పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగర ప్రజలు దీపావళి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద పెద్ద శబ్దాలతో క్రాకర్స్ కాల్చటం, ఘాటైన రసాయినిక పదార్థాలతో తయారు చేసిన టపాసులను కాల్చటంతో పర్యావరణానికి ఎంతో నష్టం కలుగుతోందని, శబ్ద, వాయు కాలుష్యంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారన్నారు. మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించం, పర్యావరణానికి హాని చేయని టపాసుల వినియోగం ద్వారా ప్రజారోగ్యానికి మేలు చేసిన వారమవుతామని పేర్కొన్నారు. టపాసులు కాల్చి రోడ్ల మీద, కాల్వల్లో వ్యర్థాలు వేయకుండా, ఇంటి వద్దకు వచ్చే ప్రజారోగ్య కార్మికులకు ఇవ్వడం ద్వారా పర్యావరణహిత పండుగ జరుపుకోవడంలో భాగస్వాములైనట్లేనని తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.9.లక్షల చెక్కులను ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమాలు ఐదుగురు లబ్దిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ కాదు కదా.. మెరుగైన వైద్యం కూడా అందని దుస్థితి ఏర్పడిందని అన్నారు. కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీలో 2వ వార్డు కార్పొరేటర్ మర్రి అంజలి సత్యనారాయణ, 15వార్డు కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవ్వుతోనే ఆనందం..ఆరోగ్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు లాల్ వజీర్ అధ్యర్యంలో లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్ వజీర్ మాట్లాడుతూ నవ్వుతోనే ఆనందం..ఆరోగ్యం లభిస్తోందని అన్నారు. 2007, నవంబర్ 11న లాఫింగ్ క్లబ్ స్థాపించామని, ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి రోజు ఉదయం లాఫింగ్ ఎక్సర్‌సైజులు, ఫిజికల్ ఎక్సర్‌సైజులు చేస్తారని అన్నారు. అదేవిధంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. రోజువారి దినచర్యలో భాగంగా నవ్వటం చేసుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో 85+శౌరయ, ధర్మం కిశోరి, లక్ష్మి, కమల, సంధ్య, కలపన, వీరరత్నం, ప్రసన్న, సత్యవతి, రామారావు, కందుల శ్రీను, శ్రీనివాస్, ఖాదర్, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, బ్రహ్మానందరెడ్డి, నూర్జహాన్ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి చిన్నారులకు పౌష్టికహారం, భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలోని శుశృత హాలులో ఏఆర్టీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రాణంతకమైన వ్యాధికి గురైన చిన్నారులకు, తల్లిదండ్రులకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు సమాజ హితం కోరే దాతలు ఆర్థిక సహాయం చేస్తున్నారని చెప్పారు. సమాజ సేవ చేయడం కూడా అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ రవి, సత్యనారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అద్వితీయ నటనకు అరుదైన రూపం చంద్రమోహన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతి తెలుగు సినిమా తల్లికి తీరని లోటు అని కృష్ణంరాజు కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జొన్నలగడ్డ శ్రీరామ చంద్రశాస్త్రి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు గుంటూరు నగరంలోని పలు సాంస్కృతిక, కళా సంస్థల వారు శనివారం ఓ ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. కథానాయకుడుతో పాటు విభిన్న పాత్రలను పోషించిన అరుదైన నటుడు చంద్రమోహన్ అని కొనియాడారు. 1978లో తమ సంస్థ చంద్రమోహన్‌ను గుంటూరులో సత్కరించినట్లు తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంత వరకు ఆయన పాత్రల ద్వారా సజీవంగా నిలిచిపోతారని ఇవీవీ యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి ప్రశంసించారు. చంద్రమోహన్ ప్రతి పాత్రలోనూ ప్రత్యేకతను చూపిస్తూ.. తెలుగు ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని అక్కినేని అభిమాన సంస్థల అధ్యక్షులు పరమాత్ముని సూరిబాబు పేర్కొన్నారు.

తెలుగు బాషా సూర్యుడు సీపీ బ్రౌన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు భాషా సాహిత్యాలు నిరాధరణకు గురైన కాలంలో కారణజన్ముడిగా అవతరించిన సీపీ బ్రౌన్ మినుకు మినుకుమంటున్న తెలుగు సాహిత్య దీపాన్ని ప్రజ్వలింప చేశాడని ప్రముఖ నాటక రచయిత డాక్టర్ బీవీ రామ్‌కుమార్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో సీపీ బ్రౌన్ 225వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీవేత్తలు, కళాకారులు సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీవీ రామ్‌కుమార్ మాట్లాడుతూ సీపీ బ్రౌన్ తెలుగు బాషా సూర్యుడు అని కొనియాడారు. అవివాహితుడైన బ్రౌన్ రాత్రింబవళ్లు తెలుగు భాషా సాహిత్యాలే ఊపిరిగా జీవించాడని, తెలుగు సారస్వతానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. కళా సౌద అధ్యక్షుడు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ తెలుగు భాషకు బ్రౌన్ చేసిన సేవలలో ముఖ్యంగా తాళపత్ర గ్రంథాల సేకరణ, ఆవిష్కరణ చెప్పుకోదగ్గవి అన్నారు. మల్లేశ్వరరావు,వీవీ రావు, సాయిబాబు, కోటిరెడ్డి, నారాయణయ్య, విజయ మాధవి గేయాలు ఆలపించారు.

చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకత్వంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. శనివారం స్థానిక 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో బాబుతో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ పేదలను సంపన్నులను చేసే బాధ్యత చంద్రబాబుదేనని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన టీడీపీ మ్యానిఫోస్టో పథకాల సాయం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో దీనికి తగిన మూల్యం చెల్లించు కుంటుందని తెలిపారు. తెల్లగొర్ల అప్పారావు, సింహాద్రి కనకాచారి, కసుకుర్తి హనుమంతరావు, జనసేన నాయకులు మామిడి రామారావు పాల్గొన్నారు.

విద్యా వ్యాప్తికి 'ఆజాద్' కృషి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మైనారిటీలలో విద్య లేకపోవడం వల్ల ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు ఉందని, విద్య ఉంటేనే దానిని అధిగమించవచ్చని బలంగా నమ్మి విద్యాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేసి, 70 సంవత్సరాల క్రితమే ఇవన్ని అవసరమని గుర్తించిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి కొనియాడారు. శనివారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో ఆజాద్ 136వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ జిలాని, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, తెనాలి మున్సిపల్ ఎక్స్ చైర్పర్సన్ ఖలీదా నసీం, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండే పూడి పురుషోత్తం, డైరెక్టర్, స్టేట్ రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ భవనాల శాఖ పిల్లి మేరి, డిప్యూటీ మేయర్ సజీలా, డిఆర్ఓ చంద్రశేఖరరావు పాల్గొన్నారు. తొలుత అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆజాద్ జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీల దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. మక్కాలో పుట్టి భారతదేశానికి వచ్చి 12, 13 సంవత్సరాలలో వేరు వేరు భాషల్లో గ్రంథాలు వ్రాయడం ఎంతో అమోఘమైన తెలివితేటలు ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. 1920లో సత్యాగ్రహం, అహింసా సిద్ధాంతాలను నమ్మి బాపూజీ ఆశయాలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సాధించే వరకు ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. మైనారిటీల సంక్షేమానికి విశేష కృషి చేశారని, హిందూ, ముస్లింలు ఐక్యమత్యంతోనే ఏదైనా సాధించవచ్చనే ఆలోచన గల వ్యక్తని తెలియజేసారు. సంయుక్త కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారని, ఈనాడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకాడమిక్-సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పునాది వేశారన్నారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి రోషన్ జమీర్ బాష, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఈ సురేశ్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య , పశు సంవర్ధక జే.డి వెంకటేశ్వర్లు, సిపిఓ శేషశ్రీ, డిఇఓ శైలజ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, చేనేత శాఖ ఏడి వనజ, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, జిల్లా టూరిజం అధికారి నాయుడు, మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఆదాం సాహెబ్, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ నరమేధాన్ని ఆపాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అమెరికి మద్దతుతో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధాన్ని వెంటనే ఆపాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానవీయ దాడులను నిరసిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ అత్యంత భయానక దాడులు చేస్తూ పసిపిల్లలు, మహిళలను చంపుతున్నారని, యుద్ధ నియామకాలకు విరుద్ధంగా నివాస ప్రాంతాలపైనా దాడులు చేస్తోందని విమర్శించారు. అమెరికా తన సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం ఇజ్రాయిల్‌ను పూర్తిగా బలపరుస్తోందని దుయ్యబట్టారు. పాలస్తీనా జాతినే సమూలంగా నిర్మూలించే దుర్మార్గ జాత్యహంకార విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ పాటించాలని, పాలస్తీనాలో శాంతిని నెలకొల్పాలని, భారత ప్రభుత్వం తటస్థ వైఖరిని విడనాడి పాలస్తీనా ప్రజలకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు జి.సురేష్ బాబు, చల్లా మరియ దాసు, సీపీఐ నగర నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, చల్ల చిన్నాంజనేయులు, జంగాల చైతన్య, ఎస్కే వలి, మల్లెబోయిన దుర్గారావు, జగన్నాథం, ధూపాటి వెంకటరత్నం, విరిగినేని వెంకటేశ్వరరావు, ధూపాటి వెంకటరమణ, మొయినుద్దీన్ పేరా, మల్లెబోయిన శివ, సుబ్బారావు, సురేష్, నారాయణ, సిపిఎం నగర కార్యదర్శి నళినీకాంత్, సీపీఎం నాయకులు నేతాజీ, అప్పారావు, శ్రీనివాసరావు, భాష, కరిముల్లా, సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా నాయకులు మన్నవ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫారాలు పరిశీలించాకనే లాగిన్‌కు పంపాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్షేత్ర స్థాయిలో బిఎల్ఓలు ఇంటింటి సర్వేలో సేకరించిన ఫారాలను ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాకనే ఈఆర్ఓ లాగిన్ కి పంపాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల విభాగ విధుల నిర్వహణపై ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలతో సమీక్షా సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ఓటర్ల నుండి సేకరించిన ఫారాలను సూపర్వైజరి అధికారులు పునః పరిశీలన చేసి ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల ముసాయిదాపై అందిన అర్జీలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వెంటనే పరిష్కరించాలని, ప్రతి అర్జీ పై బిఎల్ఓ, సూపర్వైజరి అధికారులు సంతకం చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. బీఎల్వోలు పెండింగ్ అర్జీలు ఆదివారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో అప్రమత్తంగా నిర్వహించాలని, నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్ఓలు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, మేనేజర్ శివన్నారాయణ, సూపరిండెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర- దుగ్గిరాల : స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. దుగ్గిరాల జెండాచెట్టు సెంటర్‌లో అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుభాని మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపారని, బ్రిటీష్ వారి దాష్టికాన్ని ఎదిరించి పోరాడిన ధీరుడు అని కొనియాడారు. ఈ వేడుకల్లో షేక్ కరిముల్లా, షేక్ జానీ, షేక్ రషీద్, షేక్ హుస్సేన్, షేక్ జాన్‌సైదా, సయ్యద్ జలీల్, పఠాన్ మస్తాన్, పెద్దేటి యోహాను, గురువిదపల్లి సుగుణరాజు, బులుసుపాటి యల్లేశ్వరావు, కాకా వెంకటేశ్వర్లు, బొద్దులూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణి

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గంలో మహిళలను ఆర్థికంగా ఎదిగేవిధంగా చేయడమే నారా లోకేష్ లక్ష్యమని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య అన్నారు. స్త్రీ శక్తి ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శనివారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 31వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్దిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, వింజమూరి అషాబాల, కేసంనేని శ్రీఅనిత, మరియ రోజమ్మ, విస్రం స్వరూపారాణి, యార్లగడ్డ శ్రీలక్ష్మీ, చదలవాడ అనసూయ, పెద్దు సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

పాలవెల్లువ పథకంలో రూ. 2887 కోట్ల అవినీతి: నాదెండ్ల

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న పాలవెల్లువ పథకంలో రూ. 2887 కోట్ల అవినీతి జరిగిందని, ఆధారాలతో సహా జన సేన పార్టీ బయటపెడితే దీనిపై స్పందించాల్సిన మంత్రి వ్యక్తిగత విమర్శలతో సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పాడిపరిశ్రమ, పశువర్ధక శాఖలో జరిగిన అవినీతిపై తాము ప్రశ్నించిన పది రోజుల తరువాత స్పందించిన మంత్రి నోటికొచ్చినట్లు మాట్లాడి అవినీతిపై మాట దాటవేశారని అన్నారు. ఆయన శాఖలో అవినీతే జరగకపోతే పథకంలో లబ్ధిదారుల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందాలని, అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా అమలు కావాలని, పథకాల్లో జరుగుతున్న అవకతవకలపై జనసేన పార్టీ ప్రశ్నిస్తుంటే బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన సంబంధిత మంత్రి మాత్రం వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. చేయూత పథకం మహిళల ఆర్థిక వృద్ధి కోసం పెట్టారా? లేక అమూల్ డెయిరీ కోసం పెట్టారా? అనేది మంత్రి సమాధానం చెప్పాలని అని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన పాడి పశువులనే మళ్ళీ మళ్ళీ కొన్నట్లు చూపించారని, నిజమైన లబ్దిదారులకు కాకుండా వైసిపి సానుభూతిపరులకు లబ్ది చేకూరేలా వ్యవహరించారని, అందుకే కొన్ని కమర్షియల్ బ్యాంకులు కూడా సహకరించడం లేదని అన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి రోజుకో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి వైసిపి ప్రభుత్వ అవినీతిని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామని అన్నారు. వాస్తవాలను క్షేత్రస్థాయికి వెళ్ళి ప్రజలకు తెలియజేస్తామని, వైసిపి ప్రభుత్వం సిద్ధంగా వుంటూ ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, పసుపులేటి మురళీకృష్ణ, హరిదాసు గౌరీ శంకర్, షేక్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-పెదకాకాని: వామపక్షాల పిలుపుమేరకు గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను ఖండిస్తూ శనివారం పెదకాకాని ఎన్టీఆర్ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పెదకాకాని మండల సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీలు మాట్లాడుతూ ఉగ్రవాదులు తమ పౌరులను కిడ్నాప్ చేశారని వంకతో గాజాపై ఇజ్రాయిల్ దేశం జరుపుతున్న యుద్ధాన్ని తీవ్రంగా ఖండించారు. అమెరికా కనుసనల్లో ఇజ్రాయిల్ దాడులు చేయటం అమానుసమన్నారు. అమెరికా సామ్రాజ్యవాద యుద్ధ సామాగ్రి వ్యాపారం కోసం యుద్ధాలను ప్రేరేపించి గాజా పై జరుగుతున్న యుద్ధాన్ని సమర్థిస్తూ ఇజ్రాయిల్ దేశానికి యుద్ధ సామాగ్రి అమ్ముకుంటూ గాజా లోని ప్రజలను నరకయాతనకు గురి చేస్తు హాస్పిటల్స్ పై మరియు జనవాసాలపై బాంబుల వర్షాలు కురిపిస్తూ ప్రజల ప్రాణాలను బలికొంటున్న ఈ యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారతదేశం తరపున ప్రధాని నరేంద్ర మోడీ కూడా గాజాకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెనుగండ్ల సిపిఐ కార్యదర్శి బుల్లా బాబురావు, దర్శి లింగారావు, సిహెచ్ విజయలక్ష్మి, రామిశెట్టి శ్రీనివాసరావు, బుల్లా వీరయ్య, సిపిఎం పెదకాకాని గ్రామ కార్యదర్శి కోటిపల్లి సత్యనారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే జగన్ విప్లవాత్మక పాలన : డాక్టర్ నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సాగించిన విప్లవాత్మక పాలన అని టీడీపీ బీసీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శించారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో స్థానిక సీతమ్మ కాలనీ 5వ లైన్ వద్ద నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్టానికి పట్టిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శని ఎప్పుడూ వదులుతుందా అని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారన్నారు. 2019-23 మధ్య కాలంలో రంగులు మార్చడం, పేర్లు మార్పు, అధిక ధరలు, కొత్త పన్నుల భారం, పరిశ్రమలను తరమడం, పంచాయతీల సొమ్మును దారి మళ్లించడం , సర్పంచుల చెక్ పవర్ తొలగించి కనీస అవసరాలైన రహదారుల మరమ్మత్తులు, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మద్యం పై ఆదాయాన్ని పాతికేళ్లకు తాకట్టు పెట్టిన జగన్ మోహన్ రెడ్డి మాట తప్పడం - మడమ తిప్పడం గురించి మాట్లాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సామాజిక కార్పొరేషన్లకు నియమించిన చైర్మన్లుకు కూర్చోవడానికి ఆఫీసులు, కుర్చీలే ఇవ్వని జగన్మోహన్ రెడ్డి ఇంకా సామాజిక వర్గాలకు ఏం న్యాయం చేశారో చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని అప్పులతో అధోగతి పాలు చేసి, సామాన్యులకు ఉపాధి లేకుండా చేసిన ఈ ప్రజాకంతక పాలకుడిని రాబోయే ఎన్నికల్లో తరిమి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని.. సాయికృష్ణ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ ప్రభుత్వం అమలుకు నోచుకోని నోటిఫికేషన్లు అంటూ ఎన్నికల మోసపూరిత గారెడీలు ఆపి రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేసి నిరుద్యోగుల వయోపరిమితి కోల్పోకుండా ఆదుకోవాలి లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్ డిమాండ్ చేస్తూ అమలుకాని నోటిఫికేషన్లతో మరోసారి నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు రిక్షాలు తొక్కుకుంటూ తెలుగుయువత నిరుద్యోగులు తరలి వచ్చారు. పోలీసుకు రిక్షాల ప్రదర్శనను అడ్డుకొని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనివ్వకుండా నిలిపివేసినప్పటికీ కలెక్టర్ కార్యాలయం ఎదుటే జాబు క్యాలెండరు ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేసి రోస్టర్ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేసారు. సాయి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజకీయ కక్షలకు ప్రాధాన్యమిస్తూ యువత నిరీద్యోగులకి భవిష్యత్ మీద భరోసా కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సిలు ఇస్తామని ఇప్పటికి మూడు జనవరిలు పోయినా గతంలో వదిలిన జాబులు లేని ఫేక్ జాబ్ క్యాలెండర్‌లో అరకకూరగా ఇచ్చిన నోటిఫికేషన్ల భర్తీ ఇప్పటికి జరగకపోగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరలా ఏపీపీఎస్సి ద్వారా నోటిఫికేషన్లంటూ ప్రకటన చేపించి మరో గారెడికి తేర లేపారని అన్నారు. వెంటనే రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 66,309 ఖాళీ పోస్టులను అమలు కానీ నోటిఫికేషన్లతో కాకుండా యుద్ధ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. షేక్ నాగుల్ మీరా బాబు, గుత్తికొండ కిరణ్ యాదవ్, కొల్లిమర్ల రాము, కొండెపు శేఖర్ బాబు, సింగు గోపి, షేక్ షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఘనంగా ఆజాద్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు: స్థానిక చౌత్ర సెంటర్‌లోని ఉర్దూ డి.ఐ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎం.డి ఖాసీం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారత దేశ స్వాతంత్రోద్యమంలోనే కాకుండా విద్యా వ్యవస్థలో తనదైన స్థానాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. భారత మొదటి విద్యా శాఖ మంత్రిగా అయినా చేసిన పలు సంస్కరణలు విద్యావ్యవస్థలో పెను మార్పులను తెచ్చాయన్నారు. ముఖ్యంగా ఉన్నత, సాంకేతిక విద్యలలో గణనీయమైన పురోభివృద్ధి కోసం భారత దేశంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగపూర్ ఆయన హయాంలోనే స్థాపించారని అన్నారు. పలు భాషా కోవిదుడైన ఆజాద్ మహిళా అక్షరాస్యత, నిర్బంధ ప్రాథమిక విద్య, అనిత విద్య మరియు వయోజన విద్య మొదలైనవి భారత దేశంలో ఆయన ఆలోచన నుంచి ఉద్భవించినవని అన్నారు. కేంద్ర విద్యా మంత్రిగా పనిచేస్తున్నప్పుడు ఆయన తన జీతంలో చాలా తక్కువ మొత్తాన్ని తీసుకొని మిగతా దేశ స్వాతంత్ర సమరంలో అసువులు బాసిన వారి వితంతువులకు ఇచ్చేవారని, చాలా సాధారణమైన జీవితం గడిపే వారని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి, చదువు తమ జీవిత హక్కుగా భావించాలని ఆయన అనే వారని అలాంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా మనంనడుచుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో నూరు శాతం అక్షరాస్యత సాధించినప్పుడే దేశం పురోభివృద్ధిలో సాదిస్తుందని, కాబట్టి జాతీయ అక్షరాస్య దినోత్సవంగా సందర్భంగా అక్షరాస్యత శాతం పెంచడానికి మనమందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డీ.ఐ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు ఆరిఫ్ బేగ్, అబ్దుల్ ఖయ్యూమ్, కరిముల్లా, మోహిద్దీన్ మరియు గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అక్రమాలు అడ్డుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపు కోసం ఓటరు జాబితాల్లో అక్రమాలకు పాల్పడుతుందని ప్రజలు, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) సూచించారు. శనివారం 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరెంటి వర ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టాభిపురం స్వామి థియేటర్ వద్ద ఓటర్ నమోదు, పరిశీలన కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు. గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ మూకలు వేల కొద్ది దొంగ ఓట్లను నమోదు చేయించిందని, ఓటరు జాబితాల్లో అర్హుల పేర్లు, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల పేర్లు తొలిగించి, అనర్హుల ఓట్లు చేర్పించి, అక్ర మాలకు తెరతీసిందని, టీడీపీ శ్రేణులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి అక్రమాలను అడ్డుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలో జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర-మేడికొండూరు: భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ 11 ఏళ్ల మంత్రిగా పనిచేసి భారతదేశంలో విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 2008 నుండి ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవాన్ని మన దేశంలో జరుపు కుంటున్నట్లు ఆయన తెలియజేశారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యా మంత్రిగా కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడిగా కూడా అందించిన సేవ లను గుర్తుంచుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఘనంగా మౌలానా ఆజాద్‌కు నివాళులు అర్పించారు.

చంద్రమోహన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర, తెనాలి : ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ మృతి పట్ల తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ, చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ, ఇస్కఫ్, అభ్యుదయ కళా సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి, అరసం, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, తెనాలి ఇతర ప్రముఖ సంస్థలు వేరు వేరు ప్రకటనలలో తమ ప్రగాఢ సంతాపాని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ప్రముఖ వైద్యుడు పి.దక్షిణామూర్తి, ఇస్కఫ్ నాయకులు డాక్టర్ కొత్త శివరామకృష్ణ ప్రసాద్, అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ, తెనాలి జానపద కళాకేంద్రం మహిళా సమాఖ్య సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సంగీత దర్శకులు తమ సంతాపంలో చంద్రమోహన్ సినిమాలలో నటిస్తూనే నాటక రంగాన్ని మరచిపోకుండా "ఇదేమిటి", "కీర్తిశేషులు", "చదరంగం" తదితర నాటకాలు ప్రదర్శించేవారని, ఆ నాటకాలకు తాను సంగీత దర్శకత్వం వహించానని, అలాంటి మిత్రుని కోల్పోవడం విచారకరమన్నారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో సినీ దర్శకుడు దిలీప్ రాజా ఆధ్వర్యంలో చంద్రమోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి వేమూరు విజభాస్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, బెల్లంకొండ వెంకట్, షేక్ రఫీ, ఆలియా, సెవ్వా అరుణ కుమారి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు: అపరిష్కృతంగా ఉన్న దీర్ఘ కాలిక ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15న ఏపీటీఎఫ్ ఇచ్చిన పిలుపుమేరకు చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నూరు ఏపీటీఎఫ్ మండల శాఖ తీర్మానించింది. ఈ మేరకు శనివారం పొన్నూరు ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సన్నాహాక సమావేశం ఆమోదించింది.ఈ మహా ధర్నా కార్యక్రమం కరపత్రాలను ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ టీచర్ షేక్ బద్రుద్దీన్, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఎం ఎం కుద్దూస్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలు తక్షణమే చెల్లించాలని, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ బిల్స్ రెండు సంవత్సరాల క్రితమే పాసైనప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదన్నారు. సదరు డబ్బులకు గత ఆర్థిక సంవత్సరమే ఆదాయపు పన్ను చెల్లించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏపీటీఎఫ్ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏపీ జి ఎల్ ఐ, పీఎఫ్ రుణాలు చెల్లింపులు గత ఆరు నెలలుగా ఆగిపోయాయని, మదుపు చేసుకున్న సొమ్ము అవసరాలకు ఉపయోగపడటం లేదన్నారు. రిటైర్డ్ టీచర్ హబీబ్, ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షులు బి.ఉదయభాస్కర్, వెంకటరత్నం,, కే నరసింహారావు, ఏ శ్రీనివాసరావు, జి శివరామకృష్ణ, డి రమేష్, మేక శ్రీనివాసరావు, నూరుద్దీన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ప్రజలకు బొల్లా దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ దీపాల పండగ సరికొత్త కాంతితో ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలతో దేదీప్యమానంగా వెలిగిపోవాలని కోరుకుంటున్నానని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు జీవీ శుభాకాంక్షలు



విశాలాంధ్ర-వినుకొండ: జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు దీపావళి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చెడును చేదించేందుకు ఉద్భవించిన ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

విశ్వరూప మహాసభకు తరలిన మాదిగలు

విశాలాంధ్ర-దుర్గి : ఎంఆర్‌పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో శనివారం నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభకు మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం. ముటుకూరు గ్రామనికి చెందిన మాదిగలు ఎస్సీకాలనీ నేతృత్వంలో మూడు కారుల్లో 50 మంది హైదరాబాద్‌కు బయలుదేరారు. పులిమెల నాగేశ్వ రావు మాదిగ, మాణిక్యం మాదిగ, అన్నరావు మాదిగ, దానం మాదిగ, మాచర్ల మాదారు మాదిగ, యోహాను మాదిగ, ఆంద్రెయ్య మాదిగ, దేవదానం మాదిగ, అమరయ్య మాదిగ, నిఖిల్ మాదిగ, బంకా నవీన్ మాద్దిగ, కుక్కమూడి దానియేలు మాదిగ తదితరులు మహాసభకు తరలివెళ్లారు.

మెడికల్ ఆఫీసర్‌గా సాయిబాబు బాధ్యతలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ నిమ్మల సాయిబాబు శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మొదటి మెడికల్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ స్వాతి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు వెళ్లారు. ప్రస్తుతం హాస్పిటల్‌లో రెండవ మెడికల్ ఆఫీసర్‌గా ఉన్న డాక్టర్ జగన్ నరసింహారెడ్డి మొదటి మెడికల్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి ఆ స్థానమును భర్తీ చేశారు. వారిరువురికి వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

నల్లపాటి రాము జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్నవరం, రొంపిచర్ల గ్రామాలలో శని వారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు విచ్చేసిన రాముకి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్‌లను కట్ చేశారు. తన జన్మదిన వేడుకలను జరిపిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు రాము కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు సర్వీసు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నూతనంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఏర్పాటుచేసిన బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిఎం కోటేశ్వరరావు నాయక్ అన్నారు. శనివారం బస్టాండ్‌లో వినుకొండ నుంచి వెల్లటూరు, వెంకటరెడ్డి పల్లి, రాచకొండ, పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం, కుంట, దోర్నాల, మీదుగా శ్రీశైలం నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు కార్యక్రమంలో వెంకటరె డ్డిపల్లి గోవిందరెడ్డి పాల్గొని బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు వైవి. సుబ్బారెడ్డి ,ఆదిమూలం. సురేష్, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నుంచి శ్రీశైలం బస్సు సర్వీసు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. నూతన బస్ సర్వీస్ ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ డిఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. బస్సు ఉదయం 6 గంటలకు వినుకొండలో బయలుదేరి 12 గంటలకు శ్రీశైలం చేరుకుంటుందని 12:45 నిమిషాల నుంచి తిరిగి రాత్రి 7 గంటల 30 నిమిషాలకు వినుకొండ చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అన్న సుబ్బారావు, పులిపాటి రామారావు, రెడ్డి నగేష్, చింత ఆదిరెడ్డి, గ్రంధి శిల హనుమంతరావు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పత్రిజి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఇందిరా నగర్‌లోని యూనివర్సల్ పిరమిడ్ ధ్యాన మందిరంలో నిర్వ హకులు కె.నాగలక్ష్మి, ఆధ్వర్యంలో శనివారం బ్రహ్మర్షి పితామహ పత్రిజి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలొ సంగీతం మాస్టర్ బి.సాయి, ముఖ్య అతిథిగా విచెసి సంగీతంతొ ధ్యానం యొక్క గొప్పతనం మరియు మొత్తం నాలుగు వేదాల్లో నాలుగు మహా వాక్యాలు మాత్రమే ఉన్నాయి అలానే పత్రీజీ బోధనలలో అటువంటి మహా వాక్యాలు కోకోలలు అందులో ఏ ఒక్క వాక్యాన్ని తీసుకొని ఉపాసన చేసిన ఆత్మ అను భవం కలగడం తథ్యమని ఆయన గొప్పతనాన్ని విశిష్టతలను వివరించారు. ధ్యాన మిత్రులు సంగీతం మాస్టారును ఘనంగా సన్మానం చేశారు.

గీతమ్స్‌లో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: ముందస్తు దీపావళి వేడుకలు స్థానిక వెన్నపూస కాలనీలోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం క్యాంపస్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

6వ వార్డులో టీడీపీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణ పరిధిలోని 6వ వార్డు సలాం సెంటర్ 45వ బూత్‌లో భవిష్యత్తుకు గ్యారంటీ బాబు షూరిటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, వార్డు అధ్యక్షులు దేవళ్ళ ప్రసాద్, షౌకత్ అలీ, దుర్గారావు, నాగరాజు, సింహాచలం, గోపాలకృష్ణ, వెంకటేశ్, వెంకట నరేంద్ర, సుబ్బారావు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా...

విజయవాడలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

వెలగూరి రాధాకృష్ణ మూర్తి

విశాలాంధ్ర-నరసరావుపేట: కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ ఈనెల 27, 28 తేదీల్లో విజయ వాడ జింఖానా గ్రౌండ్లో జరిగే కార్యక్రమానికి కార్మి కులు, కర్షకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వెలుగూరి రాధా కృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్జీవో హెూం లో ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధమ మహా సభల్లో ఆయన మాట్లాడారు. కామ్రేడ్ సిహెచ్ఎల్ కాంతా రావు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం పైన అనుసరిస్తున్న దాడులను తిప్పి కొట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లుగా చేసి కార్మికులను సమస్యల్లోకి నెట్టివేశారని మండిపడ్డారు. కార్మికుల పని భద్రత, కార్మికులను అవుట్సోర్సింగ్‌గా చేయాలని, అదే విధంగా 8 గంటల పని విధానం కాపాడుకోవడానికి ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల్లో చీలికలు తేవడానికి ప్రయత్ని స్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రాగానే ఓపిఎస్ తీసుకొస్తానని చెప్పి వైపిఎస్ తెచ్చారని విమర్శించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతన బోర్డులు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు లేవన్నారు. సమ్మె హక్కుల మీద కూడా దాడులు చేయడం దారుణం అన్నారు. కేంద్రం మూడు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు తెచ్చి రైతుల ఆందోళన చేయడంతో ఆ చట్టాలను రద్దు చేసింద న్నారు. విద్యుత్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రజానీకానికిన ద్రోహం చేస్తున్న జగన్ ప్రభుత్వంపై 21, 22 తేదీల్లో నిరసన : ముప్పాళ్ళ

ఏఐటీయూసీ భారతదేశంలోని ప్రధమ స్వాతంత్ర ఉద్య మంలో పాల్గొన్న కార్మిక సంస్థ అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు కొనియాడారు. నిజా యితీగా కార్మికులకు హక్కుల కోసం పోరాడిన బలీయ మైన కార్మిక శక్తి అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్‌తో పాటు అనేక ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వాలు వచ్చాక కార్మికుల కర్షకుల హక్కుల్ని హరిం చి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. నరేంద్ర మోడీకి వ్యతిరే కంగా ఈనెల 27వ తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమానికి కార్మికులు కర్షకులు వేలాదిగా పాల్గొ నాలని పిలుపునిచ్చారు. బ్రజేష్‌కు మార్ తీర్పును వక్రీక రించి అక్రమ ప్రాజెక్టులను నీరిచ్చి, రాష్ట్ర ప్రజానీకానికి ద్రోహం చేస్తున్న జగన్ ప్రభుత్వం పై ఈనెల 21, 22 తేదీల్లో నిరసన తెలియజేస్తున్నామ న్నారు. కర్ణాటక తెలం గాణ ప్రాజెక్టులకు నీళ్ళిచ్చి మన రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ మేరకు 30 గంటల నిరసన దీక్షను చేపడుతున్నట్టు ముప్పాళ్ళ స్పష్టం చేశారు. దేశం రాష్ట్రంలోని 140 కోట్ల మంది కార్మికులు, కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నిరసన దీక్షకు కార్మికులు రైతులు కలిసి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలకు జిల్లా నాయకులు కామరెడ్డి భూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. తొలుత ఏఐటిసి కార్యాలయం నుండి కార్మికులు, కర్షకులు ఎన్జీవో హాల్ వేదిక వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం అనంతరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా కొమర వెంకటరావు, జిల్లా కార్యదర్శిగా కాసా రాంబాబును ఎన్నుకోగా 57 మందితో కౌన్సిల్, 19 మందితో కార్యవర్గం, 17 మందితో ఆఫీస్ బేరర్స్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, న్యాయవాది ప్రతాప్, వందనం, సారమ్మ, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరపట్నం రామకృష్ణ, చిన్న సైదా, నాగేశ్వరరావు, హమాలీ రాష్ట్ర ఫెడరేషన్ అంజిబాబు, వెంకటరెడ్డి, ఆర్టీసీ నాయకులు ముప్పాళ్ళ కోటేశ్వరరావు, దాసరి వరహాలు, పచ్చిగార్ల ఏసు, కాసా సాంబయ్య, రాజు, పి రామారావు, ఏసు పాదం, మిద్దెపోగు బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, వైదన వెంకట్, ఉప్పలపాడు రంగయ్య, కంబాల శ్రీనివాస్, మునుగోడి శ్రీను, వెంకటేశ్వర్లు, హెల్డ్ ఫ్లారెన్స్, మల్లికార్జున, సాంబయ్య, వెంకటేశ్వర్లు, తదితర అనుబంధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-దుర్గి: ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు దుర్గి శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతా యని గ్రంథాలయ అధికారి పి.వేణుగోపి తెలిపారు. శనివారం స్థానిక శాఖ గ్రంథాలయ ములో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.లక్ష్మీ ఆదేశాలు మేరకు వారోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అన్ని పాఠశాలలకు వెళ్ళి వారోత్సవాల కరపత్రాలను పంపిణీ చేశామని చెప్పారు. విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. వారోత్సవాలు ముగింపు రోజున గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖులచే ప్రశంసా పత్రములు, బహుమతులు ప్రదానం చేస్తామని అన్నారు. గ్రంథాలయం నుంచి దీర్ఘకాలంగా ధరావతు దారుల వద్ద నుంచి తిరిగి రాని పుస్తకములు వారోత్సవాలు ప్రారంభ తేదీ నుంచి ముగింపు తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా తీసుకుంటామని పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కావున స్థానికులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంత గుడిపాడు గ్రామంలో గల శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు జరుగుతాయని గ్రంథాలయాధికారి కె. వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభము రోజున బాలల దినోత్సవం నిర్వహించబడుతుందని అన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించబడుతుందని అన్నారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలుగు ప్రయోజనములు గురించి, వాటి ప్రాముఖ్యత గురించి వివరించటం జరుగుతుందని అన్నారు. గ్రంథాలయ ఉద్యమాలలో పాల్గొన్న ప్రముఖులు డా.యస్.ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరిస్తూ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పరుగుపందెం, మ్యూజికల్ ఛైర్స్, వంటి ఆటల పోటీలు నిర్వహిస్తామని అన్నారు. మహిళా సాధికారత, దిశచట్టం పై చర్చ జరుగుతుందని అన్నారు. వారోత్సవములు ముగింపు రోజున విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, సామూహిక స్వీయపఠనం పై అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయటం జరుగుతుందని అన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవములలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మార్పీఎస్ సభకు తరలివెళ్ళిన కార్యకర్తలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభకు చిలకలూరిపేట నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలివెళ్లడం జరిగిందని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు అన్నారు. విశ్వరూప మహాసభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరై జాతిని ఉద్దేశించి మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. చిలకలూరిపేట నుండి దాదాపు 50 తుఫాన్ వాహనాలలో ప్రజలు తరలి వెళుతున్న సందర్భంగా పాత మార్కెట్ యార్డు నందు ఎంఆర్ ఫౌండేషన్ అధినేత మల్లెల రాజేష్ నాయుడు ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ అనేక సమస్యల కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి బాబు మాదిగ, కొండేపోగు క్రాంతి కుమార్ మాదిగ, పల్లెపోగు చంటి మాదిగ, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.

ఓటమి భయంతోనే సామాజిక బస్సు యాత్ర

విశాలాంధ్ర-పెదకూరపాడు : వైసీపీ నాయకులు సామాజిక బస్సు యాత్ర పేరుతో ప్రజలకు ఏమి చేశారో చెప్పలేక ప్రతిపక్ష పార్టీ నాయకులపై నోరు పారేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. బీసీలకు చాలా చేశామని చెప్పుకుంటున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు ఉన్న రిజర్వేషన్ ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గొప్పగా ఉద్ధరించామని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క బీసీ సామాజిక వర్గానికైనా, దళితులకైనా ఒక్క రూపాయి అయినా నిధులు ఇచ్చారా? అని ప్రశ్నించారు. కనీసం కార్పొరేషన్ చైర్మన్‌లకు కుర్చీలైనా ఇచ్చారా ?అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలలో గానీ, దళితులలో గానీ కుల వృత్తుల వారు ఉంటే వారికి ఆదరణ పథకం కింద పనిముట్లు, ఆధునిక యంత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం ఏ సామాజిక వర్గానికి ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి అధికంగా పదవులు ఇచ్చామని చెబుతూ వారిపై పెత్తనం మాత్రం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గం చలాయిస్తోందని ఆరోపించారు.

టీడీపీ కార్యాలయంలో ఆజాద్ జయంతి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం భారతరత్న, విద్యావేత్త, మౌలానా అబుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించిన ముస్లిం దేశభక్తుల్లో అబుల్ కలాం అగ్రగన్యుడని 'అల్ హిల్' అనే పత్రికను స్థాపించి జాతీయ భావాలను ప్రచారం చేసిన ఆయన అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. టీడీపీ పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కంబాల

విశాలాంధ్ర-సత్తెనపల్లి: నర్సరావుపేటలో యన్.జి.ఓ.ఆఫీస్ ఆవరణలో శనివారం జరిగిన "పల్నాడు ఎఐటియుసి జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈసందర్భంగా నర్సరావుపేటలో భారీ కార్మిక ప్రదర్శన, ప్రతినిధుల మహాసభ జరిగింది. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికను ఎఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధా క్రిష్ణ మూర్తి ప్రకటించారు. సత్తెనపల్లి ఏరియా కు చెందిన కంభాల శ్రీనివాస్ పల్నాడు జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షు డుగా, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డిఆర్.మస్తాన్, కట్టామంజుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికపట్ల అభినందన తెలిపిన వారిలో ఎపియస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు బి.ఎల్లమంద, రమణారెడ్డి, మస్తాన్ వలి, ఎపియస్ ఆర్టీసీ హైయ్యర్ బస్ యూని యన్ నేతలు ఇసిరెడ్డి అంజిరెడ్డి, ఎపి ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు జోన్నలగడ్డ నాగయ్య, పోకల శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామ క్రిష్ణ, సహయ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్న కేశవ, కెనాల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.శంకర్రావు, పి.సాంబశివరావు, యస్.కె.జానీ, జనవిజ్ఞాన వేదిక సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు ఏడుకొండలు, సిపిఐ నాయకులు మన్నెం నరశింహరావు, తోట రామతిరుపతి రావు, శ్రీహరి, ఎఐవైఎఫ్ నేత కంభాల ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

రాజకీయాలకతీతంగా సంక్షేమం

విశాలాంధ్ర-రాజుపాలెం : గతానికి భిన్నంగా, రాజకీయాలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్ అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ పుస్తకాన్ని ఆయన లబ్దిదారులకు అందించారు. గత నాలుగేళ్లుగా అందిన సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వలంటీర్ల పని తీరుపై అడిగి తెలుసుకుంటున్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు సాహసించని రీతిలో సంక్షేమ, పరిపాలన సంస్కరణలను అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతిభ వెలికితీతకు పోటీలు దోహదం

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థులలో నిగిడి కృతమైన ప్రతిభను వెలికితీయటానికి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని శ్రీరామ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కె.వి.ఆర్ మోహన్ అన్నారు. మండల కేంద్రమైన శావల్యాపురం గ్రామంలోని శ్రీరామ పబ్లిక్ స్కూల్ నందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి తెలిపారు. ఈ పోటీల నందు సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రత్నకుమారి, డైరెక్టర్ అజిత్ చంద్, ఉపాధ్యాయులు మేఘన, మనిషా, మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పక్కాల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ప్రముఖ న్యాయవాది, సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన ఆయన జన్మదిన వేడుకలలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయ రాజనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ముందుగా పక్కాల చేత కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గజ మాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్న స్థితికి రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో చల్లంచర్ల సాంబశివరావు, సహారా మౌలాలి, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ సేవలు అదర్శనీయం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడిగా,జాతీయవాదిగా, హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన సుప్రసిద్ధ నేతగా, తొలి విద్యాశాఖ మంత్రిగా విస్తృతమైన సేవలు అందించారని ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి నివాళు లర్పించారు. ఆయనతో పాటు సత్తెనపల్లి పూర్వశాసన సభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూరు మీరాన్, కోటేశ్వరావు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి,పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు : డాక్టర్ నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు, ఫౌండర్ అండ్ ఛైర్మన్ ప్రజా వైద్యశాల డాక్టర్ నిమ్మల శేషయ్య శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో ఈ దీపావళి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జగన్ అరాచక పాలనలోని చీకట్లను పోగొట్టి చల్లని వెలుగులు నింపే చంద్రబాబు పాలన రాబోతోంది అని ఆకాంక్షించారు.

దీపావళి వైభవంగా జరుపుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: దీపావళి పండ ుగను జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య సంతోషాల నడుమ వైభవంగా జరుపుకోవాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి పిలుపునిచ్చారు. బాణాసంచా కాల్చే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ కాలుష్య రహిత, ప్రజాహిత, ప్రజలకు ఇబ్బందులేని పండగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరికీ, ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

విప్లవ గేయాలు ఆలపించిన ప్రజానాట్యమండలి

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధమ మహా సభలో పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు షేక్ చిన్న జాను సైదా, బొంత నాగేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, దా.కృష్ణ నాయక్, పి సుజాత మునగోటి శ్రీనివాసరావు కొయ్య శ్రీనివాసరావు పాల్గొని విప్లవ గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా సభకులను ఉత్సాహపరిచారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రెంటచింతల: ఈ నెల 15న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా అధ్యక్షుడు,ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కార్యకర్తలను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిఆర్కే మాట్లాడుతూ దశాబ్దాల నాటి "వరికపూడి సెల" కల నెలవేరుతున్న సమయం వచ్చిందని మన పల్నాటి ప్రజల కళను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాచర్ల నియోజకవర్గానికి రావడంమొదటసారి అందువల్ల వేల సంఖ్యలో ప్రజలు సంగీభావం తెలిపేందుకు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి,పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ శౌంతిరెడ్డి నర్సి రెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, అన్నీ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పాలన విధించాలి: కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: రాష్ట్రంలో ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలన్నా, రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా బ్రతకాలన్నా ఆంధ్రప్రదే శ్‌లో రాష్ట్రపతి పాలన పెట్టాలని తెలుగు దేశం పార్టీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. శని వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవితో రాష్ట్రాన్ని ఎలా దొచుకోవచ్చు అని వైఎస్ జగన్ నిరూపించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టి 45 వేల కోట్లు దోచుకున్నాడు. పదహారు నెలలు జైల్లో ఉండి రాష్ట్రాన్ని ఎలా దొచేయాలి అనే ప్లాన్ వేశాడు. అధికారం అడ్డుపెట్టుకుని ల్యాండ్, సాండ్ మైన్స్, వైన్ ల పేరు తో మూడున్నర లక్షల కోట్లు దోచేశారు అని సంచలన ఆరోపణలు చేశారు. ఈ రాష్ట్రా నికి జగన్ ఎందుకు వద్దో చెబుతూ త్వరలో పుస్తకం విడుదల చేస్తాం అని ప్రకటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్, అమరావతిని నిర్వీర్యం చేశారు, పెండింగ్ ప్రాజెక్ట్ అటకెక్కించారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు లక్షా పద్నాలుగు వేల కోట్లు అక్రమ మార్గంలో వాడుకున్నారు.. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ ను వద్దనుకుంటున్నారని అన్నారు.

వృద్ధులకు 'వైఎస్సార్ కంటి వెలుగు'

విశాలాంధ్ర-రెంటచింతల: మలి సంధ్యలో కంటి సంబం ధిత సమస్యలతో బాధపడు తున్న వృద్ధులకు వైఎస్సార్ కంటి వెలుగు పథకం వరమే అయిందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులకు కళ్లజోళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చూపు లేకపోతే లోకమంతా చీకటేనని, చూపు మందగిస్తే జీవనం కష్టతరమవుతుందని అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యతాంశాల్లో రాష్ట్ర ప్రజల కంటి చూపు పరిరక్షణకు చోటిచ్చి వైయస్సార్ కంటి వెలుగు పథకం ప్రవేశపెట్టారన్నారు. చూపు సమస్యలతో బాధపడే వారిని గుర్తించి మందులు,కళ్లద్దాలు అందించడంతోపాటు కేటరాక్ట్ సర్జరీలు ఉచితంగా ప్రభుత్వం చేయిస్తోందన్నారు. ఆరు దశాల్లో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లక్షలాదిమంది జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగు రేఖలు ప్రసరింప చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు కృష్ణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-పెదకూరపాడు: అప్పుల బాధ తాళలేక కౌలు రైతు గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పెదకూరపాడులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం... పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ పూర్ణ చంద్ర కుమారుడు బెల్లంకొండ రమేష్ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటాడు. పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండేవాడని, అయితే గత నాలుగు సంవత్సరాలుగా పొలం సేద్యంలో ఆశించిన ఫలితం దక్కకపోగా అప్పులు పాలై, ఆ అప్పులను ఎలా తీర్చాలో అర్థం కాక మనస్థాపానికి గురై శుక్రవారం గడ్డి మందును సేవించగా చుట్టు పక్కల వాళ్ళు గమనించి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం సత్తెనపల్లిలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడ%శీ%తో మంగళగిరిలోని ఎన్నారై హాస్పటల్ లో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిన ట్లు తెలిపారు. హాస్పటల్ వారు అందించిన సమాచారంతో స్థానిక పోలీసులు హాస్పటల్ కి వెళ్లి పంచనామా చేసి, పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

దేశ మొదటి విద్యాశాఖ మంత్రి ఆజాద్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం జరిగాయి. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పార్టీ ఇన్‌ఛార్జ్ షేక్ సలీం, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సలీం మాట్లాడుతూ ఆజాద్ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారన్నారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. 1992లో ఆజాద్ కు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాపు సాధికారిక చైర్మన్ రేమినిశెట్టి హనుమంతరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కూర్మాల రాధిక, నాయకులు గండికోట వెంకయ్య, షేక్ మున్ని, ఇష్టంశెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులకు షరతులు లేకుండా నివేశన స్థలాలు ఇవ్వాలి: జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విలేకరులకు ఎటువంటి షరతులు లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జెబి శ్రీధర్ తెలిపారు. కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో జెల్లి భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విలేకరులకు 3 సెంట్లు నివేశన స్థలాలు ప్రకటించడం హర్షింపదగ్గ పరిణామం అన్నారు. ప్రభుత్వం షరతులతో కూడిన జీవో ని విడుదల చెయడం వలన 5 శాతం మంది జర్నలిస్టుల కుడా లబ్ధి చేకూరదని అందని ద్రాక్ష లా వ్యవహరిస్తున్న షరతులపై మండిపడ్డారు. చిన్నప్పుడు చదువుకున్న మిత్రలాభం మిత్రభేదం కథలో కొంగ నక్క సామెత గుర్తుకొస్తోందన్నారు. జర్నలిస్టుల నివేశన స్థలాల ప్రకటన చూస్తుంటే కోట్ల రూపాయలకు పడగలెత్తిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు వర్తించని నిబంధనలు ఏ ఆధారం లేని పాత్రికేయుల మీద చూపడం ఏంటి అని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా వ్యవహరిస్తున్న పాత్రికేయుల సంక్షేమ పథకం అమలకు షరత్తులు విధించడం సరైన పద్ధతి కాదన్నారు. కొంగ నక్కని విందుకు ఆహ్వానించి కూజాలో పాయసం పోసి తాగమన్నట్టుగా ఉంది జగన్మోహన్ రెడ్డి పాలన అన్నారు. పాత్రికేయులు పై చూపిస్తున్న సంక్షేమ అమలు విధానం ఎటువంటి షరతులు లేకుండా నివేశన స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు 14 నుంచి

విశాలాంధ్ర-పర్చూరు: జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేది వరకు జరుగుతాయని గ్రంథపాలకుడు గుడిపాటి శ్రీనివాసరావు శనివారం ప్రకటనలో తెలిపారు. వారోత్సవాలలో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, 16న ప్రముఖులను స్మరించుట, 17న కవి సమ్మేళనాలు, 18న విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు, 19న మహిళా సాధికారితపై చర్చ, 20న ముగింపు వేడుకలు ఉంటాయని గుడిపాటి తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు వారోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

14న మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని అల్లూరు గ్రామంలోని బుడే సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ మెడికల్స్ వైద్యశాల సంయుక్తంగా ఈ నెల 14వ తేదీన బుధవారం ఉదయం 7 గంటలకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బుడే సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ అధినేత వైద్యులు రెహమాన్ తెలిపారు.శనివారం అయన మాట్లాడుతూ పరకడుపునే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, అలాగే (డయాబెటిక్) షుగర్ రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.శిబిరానికి ఉదయానే వచ్చిన రోగులకు బ్రేక్ ఫాస్ట్ టిఫిన్ అందజేస్తామని చెప్పారు.ఈ అవకాశాన్ని పిట్టలవానిపాలెం మండలంలోని గ్రామ ప్రజలతోపాటు ఇతర గ్రామ ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ రెహమాన్, ఆర్ఎంపీ వైద్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

త్వరలో కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీలు

విశాలాంధ్ర-చీరాల: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కమిటీలు పార్టీ ఆదేశాల మేరకు వేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు. శనివారం చీరాల పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్లో దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలసి పార్టీలోకి తిరిగి రావాలని ఆహ్వానిస్తున్నామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారం కోల్పోయక దేశాభివృద్ధి కుంటుపడిందని,కులాల పేరిట ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సీనియర్ నాయకులు యువ నాయకులతో కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కరెద్దుల సురేష్,మెరిగ రమేష్,మర్రి శ్రీనివాసరావు, భాష,మస్తాన్ వలి,పెర్లి బుజ్జి రాజు,షేక్ రహమ్మత్ అలీ,రామ్ కుమార్,షేక్ మస్తాన్ వలి,తదితరులు పాల్గొన్నారు..

మౌలానా అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-బాపట్ల : అంబేద్కర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మౌలానా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ నాయకుడు పఠాన్ రాజేష్ మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులుగా పనిచేసిన మొట్టమొదటి వ్యక్తి మౌలానా అబ్దుల్ కలాం అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఖిలాఫత్, దండి, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం ఉద్యమాలలో పాల్గొని 11 సంవత్సరాల పాటు జైలు శిక్షను అనుభవించి స్వాతంత్రం రావడానికి కృషి చేసినటువంటి మహనీయులలో భారతరత్న భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఒకరన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే రూపొందించబడుతుందని దూరదృష్టి గల పరిపాలన అధ్యక్షుడిగా ఆనాడే ఐఐటీలను యు జి సి గ్రాంట్ కమిషన్ లను నెల కొల్పి విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారని ప్రశంసించారు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని నేడు జాతీయ విద్యా దినోత్సవం గా ప్రకటించబడినదన్నారు.మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మైనార్టీల సంక్షేమ దినంగా ప్రకటించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి రవిబాబు, శీలం సాగర్, మాజీ కౌన్సిలర్ బక్క రోశయ్య, నక్కల రాంబాబు, మహిళా నాయకురాలు దండు రేణుక, దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోటీలకు ఈదుమూడి విద్యార్థుల ప్రాజెక్టు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఒంగోలు డిఆర్ఆర్ఎం స్కూల్లో శనివారం జరిగిన జిల్లాస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలలో ఈదుమూడి జడ్పీ హైస్కూల్ విద్యా ర్థులు తయారుచేసిన సొగసు చూడతరమా ప్రాజెక్ట్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. ప్రాజెక్టు తయారు చేసిన పదో తరగతి విద్యార్థినిలు నందిని, అఖిల తో పాటు గైడ్ టీచర్ కాకి స్వర్ణలతను ఆర్జెడి,డీఈవో వివిఎస్ సుబ్బారావు ప్రశంసా పత్రం,నగదు బహుమతి, మొమెంటోలను అందించి అభినందించారు. రాష్ట్రస్థాయికి ప్రాజెక్టు ఎన్నిక కావడం పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు అభినందించారు.

గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలి: ఎంపీ మోపిదేవి

విశాలాంధ్ర-రేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆదేశించారు. పట్టణం లోని శ్రీ సీతారామ యోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, గృహ సారథు లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లా డుతూ గృహ సారథులు బూత్ కన్వీనర్లు గ్రామస్థాయి నాయకులు సమిష్టిగా కృషి చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.గ్రామస్థాయిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే గుర్తించి పథకాలందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా కులమత పార్టీ విభేదాలు లేకుండా వైసిపి నాయకులు పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేయాలన్నారు. నాయకులకు బూత్ కమిటీ సభ్యులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని చెప్పారు. గ్రామాలలో ఎక్కడ అశాంతికి తావు లేకుండా ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణ నెలకొల్పి పార్టీ అభివృద్ధికి సహకరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు

విశాలాంధ్ర-రేపల్లె : దీపావళి క్రాకర్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని తహసీల్దార్ మల్లిఖార్జున రావు తెలిపారు. నిబంధనలను పాటించని క్రాకర్స్ విక్రయ దారులపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. గతంలో దీపావళి పండుగ సందర్భంగా వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సు కొరకు క్రాకర్స్, నిల్వ చేసే గోడౌన్స్ విక్రయించే దుకాణాలకు నియమ నిబంధనలు పాటించాలన్నారు.బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించేలని వివరించారు. దీపావళి క్రాకర్స్ విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రేపల్లెలో క్రాకర్స్ హోల్ సేల్ దుకాణాలు 4 ఉండగా రిటైల్ విక్రయాలకు 24 షాపులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.
మండలంలోని ఉప్పుడిలో ఒకషాపు, పేటేరు లంకమ్మ చెట్టు వద్ద 4 షాపులు, పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ప్రస్తుతానికి 19 షాపులకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - బాపట్ల : దేశంలో విద్యా రంగం అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం బాపట్ల కలెక్టరేట్ ఆవరణలోని స్పందన సమావేశ మందిరంలో శనివారం జరిగింది. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి అతిథులు ఘనంగా నివాళులర్పించారు. మౌలానా అజాద్ సేవలు నిరుపమానమని శాసనసభ్యులు రఘుపతి తెలిపారు. స్వాతంత్ర సంగ్రామంలో జాతి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆయన వివరించారు. ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ముస్లింల అభ్యున్నతి, దేశ ప్రజల ఐక్యతకు ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించిందన్నారు. మౌలానా ఆజాద్ పేరిట ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాదులో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, కలెక్టరేట్ ఏవో కె గోపికృష్ణ, వక్ఫ్ బోర్డ్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

అర్చకులపై దాడులు సరికాదు

విశాలాంధ్ర - చీరాల రూరల్: హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ భగవత్ సేవకు అంకితమైన అర్చక స్వాములపై దాడులు సరికాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు క్షీరపురి బ్రాహ్మణ పరిషత్ కోశాధికారి మంత్రిప్రగడ ఆంజనేయ శర్మ అన్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకి గ్రామంలో ఉన్న శివాలయంలో అర్చక స్వామిగా పనిచేస్తున్న పూర్ణ సుమంతుపై భౌతికంగా దాడిచేసి కులం పేరుతో దూషించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. పూజాదికాలు ముగించుకుని వెడుతున్న అర్చకునిపై దాడి చేయడమే కాకుండా, పవిత్రమైన యజ్ఞోపవీతాన్ని, రుద్రాక్ష మాలను తెంచడాన్ని తీవ్రంగా పరిగణించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గంపై దాడులకు పాల్పడినా, కించపరిచేలా మాట్లాడినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు చేపట్టి శిక్షలు పడేలా ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శనగవరపు నాగమల్లేశ్వర శర్మ, అప్పాజోశ్యుల నారాయణ శాస్త్రి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర చీరాల: పట్టణ ప్రజలకు చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ తరపున చీరాల పట్టణ అధ్యక్షుడు కోండ్రు బాబ్జి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ్రు బాబ్జి మాట్లాడుతూ చీరాల పట్టణం లోని ప్రజలు అమ్మవారు ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వెలుగొందాలని,ప్రజల1 కష్టాలన్నీ దీపావళి టపాసులు వలె పేలిపోయి తొలగిపోవాలని అన్నారు. మతాబులు,చిచ్చుబుడ్లు వలె వారి జీవితాలు వెలుగు చుండాలని,వెంకటేష్ బాబు త్వరగా కోలుకుని నియోజకవర్గ ప్రజల మధ్యకు వచ్చి పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహముగా పాల్గొనాలని అన్నారు.

ముస్లిం సమాజానికి విద్య ఆవశ్యకత వివరించాలి

విశాలాంధ్ర-మార్టూరు : ముస్లిం సమాజానికివిద్య యొక్క ఆవశ్యకతను గూర్చి వివరించాలని మా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్.మొహమ్మద్ రషీద్ అన్నారు. భారతదేశపు మొట్టమొదటి విద్యా విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన గొప్ప సేవలను గురించి తెలియజేశారు .ఆయనని ఆదర్శంగా తీసుకొని మనం కూడా ముస్లిం సమాజ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఆయనఅడుగుజాడలలో మనం నడుచుకోవాలని విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని , ముస్లిం సమాజానికి విద్య యొక్క ఆవశ్యకత గూర్చి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్టూరు ఎంపిటిసి షేక్ కరీముల్లా , వైయస్ఆర్సీపీ నాయకులు రఫీ , టీనేజ్ టైలర్స్ గడ్డం ఖాసింబుడే, మా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయమే దీపావళి

విశాలాంధ్ర-ఒంగోలు : చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, నరకాసుర సంహారం జరిగిన పుణ్య ఘడియలను స్మరించుకుంటూ జరుపుకొనే పండుగ దీపా వళి అని టీడీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని టీడీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని జిల్లా ప్రజలకు, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారద్రోలి జీవితంలో వెలుగులు నింపే దీపావళి నాడు శుభం చేకూరి, అష్టైశ్వర్యాలు, సుఖసంతో షాలు కలగాలని, సరికొత్త వెలుగులతో ప్రజలందరీ జీవితాలు ప్రకాశించాలని ఈ సందర్భంగా నూకసాని బాలాజీ ఆకాంక్షించారు.

విగ్రహ దాతలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లె గ్రామం నందు శనివారం పట్టాభి రామ సీతా రామస్వామి దేవస్థానం ధర్మకర్త చీకటి వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ ఆలయ విగ్రహాలకు సహకరిం చిన దాతలు మిట్ట పెద్ద నరసయ్య 3 లక్షలు, ఉత్సవ విగ్రహ ములకు ఉడుముల సుబ్బారెడ్డి తెనాలి లక్ష రూపాయలు, టైల్స్‌కు సహకరించిన దాత సాని కొమ్ము తిరుపతిరెడ్డి లక్ష రూపాయలు, మైక్ సెట్ దాతలు ఉసిమెట్ల వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్, ఈ ఆలయానికి సహకరించిన దాతలకు కమిటీ వారు వారిని శాలవాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ సానికొమ్ము తిరుపతిరెడ్డి, రఘునాథ్ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగదుతో ఉడాయించిన ఆర్‌బీకే ఉద్యోగి

వ్యవసాయ శాఖ అధికారికి రైతులు ఫిర్యాదు

విశాలాంధ్ర - యద్దనపూడి : రాయితీపై ఇచ్చే శనగ విత్తనాల నగదు ను తీసుకొని ఆర్ బి కే ఉద్యోగి పరారైన సంఘటన మండలంలోని అనంతవరం గ్రామ రైతు భరోసా కేంద్రంలో జరిగింది . వ్యవసాయ శాఖ అధికారి బాధ్యత రైతులు తెలిపిన వివరాల ప్రకారం అనంతవరం ఆర్ బి కే లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న కాసా దానియేలు 15 రోజుల క్రితం ప్రభుత్వం 40% రాయితీపై ఇస్తున్న శనగ విత్తనాలకు సంబంధించి రైతుల వద్ద వసూలు చేసిన నగదును బ్యాంకులో జమ చేయకుండా ఉదాయించాడు. 42 క్వింటాలకు సంబంధించి మూడు లక్షల పైగా నగదు తీసుకొని ఉడాయించాడు. ఆర్.బి.కె కేంద్రానికి 15 రోజుల నుండి తాళం వేసి ఉండటంతో పాటు దానియేలు కు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ చేసి ఉండటం తో అనుమానం వచ్చిన రైతులు, ఆరా తీయగా ఇతను అందుబాటులో లేదని తెలిసింది. రైతులు వ్యవసాయ శాఖ అధికారి చల్లగుండ్ల ఆదినారాయణ దృష్టికి తీసుకు వచ్చారు . స్పందించిన వ్యవసాయ శాఖ అధికారి దానియల్ సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఏవో తన పై అధికారులకు సమాచారం అందించారు . జె డి ఏ సత్తర్ ఆదేశాల మేరకు స్థానిక రైతులతో కలిసి ఏవో యద్దనపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దానియల్ పక్క మండలాలకు సంబంధించిన రైతుల వద్ద కూడా రాయితీపై శనగ విత్తనాలు ఇప్పిస్తానంటూ 15 మంది రైతుల దగ్గర సుమారు మూడు లక్షలకు పైగా ఫోన్ పే ద్వారా తన ఫోన్ కు నగదు బదిలీ చేసుకున్నట్లు రైతులు తెలిపారు గతంలో కూడా ఇతను తక్కువ ధరకు ఎరువులు ఇప్పిస్తానంటూ రైతుల వద్ద 1,50,000 వరకు తీసుకోవడం గమనార్హం. ఈ మేరకు ఏవో, రైతులు తెలిపిన వివరాల ప్రకారం యద్దనపూడి పోలీస్ స్టేషన్లో ఎస్సై వి నాగ శీను కు ఫిర్యాదు చేశారు . ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర -బాపట్ల : వైసీపీ పార్టీకి పట్టు కొమ్మలైన బడుగు బలహీన వర్గ ఓటర్లు టిడిపి పార్టీలో చేరడంపై నియోజకవర్గంలో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే కర్లపాలెం మండలం బుద్ధం గ్రామానికి చెందిన ఎస్టి యానాది కాలనీ 50 కుటుంబాలు నర్రా వెంకటస్వామి (ముసలయ్య), కాకర్లపూడి భాస్కర్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని బలపరుస్తూ పార్టీ కండువా కప్పుకొని పార్టీకి మద్దతు పలికారు. తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికిన ఎస్టీ యానాది కాలనీ వాసులకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ శు భాకాంక్షలు తెలియజేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా ఏడుకొండలు, కొమరగిరి సూరిబాబు, అంకమ్మ, ఇండ్ల వెంకటేశ్వర్లు, కొండలు, కొమరగిరి శ్రీనివాసరావు, కొమరగిరి పోతురాజు, హనుమంతరావు, కొమరగిరి శ్రీను, తలపల పోలేరు, మన్నెం రమారావు, శెవూరి ఏడుకొండలు, శెవూరి రాఘవ, పులి వెంకటేశ్వర్లు,కత్తి ముసలయ్య, కత్తి హరిబాబు, కొమరగిరి సుబ్బారావు, ఇండ్ల శ్రీనివాసరావు, కొమరగిరి ఏడుకొండలు, కొమరగిరి వెంకటేశ్వర్లు, కత్తి వెంకటేశ్వర్లు, కొమరగిరి ప్రభు, కొమరగిరి ఆంజనేయులు, తలపల వెంకటేశ్వర్లు, తలపల వెంకటేశ్వరరావు, పులి రాము, మన్నెం చెంచయ్య, కొమరగిరి దాసు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో కోన

విశాలాంధ్ర- కర్లపాలెం : కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామానికి చెందిన అబ్కారీ శాఖలో సేల్స్ మ్యాన్‌గా పనిచేస్తున్న దుర్గారావు వివాహ కార్యక్రమంలో శాసన సభ్యులు కోన రఘుపతి పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైసీపీ కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, యజలి వైసీపీ ఇంఛార్జి పేరాల సురేష్, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శామ్యూల్ జాన్, ఆట్ల అయ్యప్ప రెడ్డి, హరిబాబు రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట రెడ్డి, మార్పు బెనర్జీ, నక్కా సంతోష్, పాపారావు, షరీఫ్, రత్నం పాల్గొన్నారు.

మాదిగల మహాసభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాదిగల విశ్వరూప మహాసభలను విజయవంతం చేయాలని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభలకు మాదిగలు తరలిరావాలని కోరారు. ఎస్సీల వర్గీకరణ చేపట్టడం కోసం మాదిగలు ఐక్య ంగా పోరాటం చేసి విజయం సాధించాలని, ఎన్నో సంవత్సరాలుగా కృషి ఫలితంగానే వర్గీకరణ సాధ్యమవుతుందని అన్నారు.

జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతాం

విశాలాంధ్ర-చీరాల: ఎయిడెడ్ ఎంప్లాయిస్ అందరికి ఈహెచ్ఎస్ నుంచి హెల్త్ కార్డు సాధించేలా కృషి చేస్తామని, సీపీఎస్ మరియు జీపియస్ పరిధిలోకి ఎయిడెడ్ ఎంప్లాయిస్‌ను తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తామని జేసిఎల్ఏ నూతన అధ్యక్షులు గారపాటి పుష్పరాజు అన్నారు.. శనివారం ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల లో పనిచేసే అధ్యాపకులు మాజీ (ఆర్ఐఓ) జెడ్ ఎస్ రామచంద్రరావు ఆధ్వర్యంలో గుంటూరులో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసిఎల్ఏ నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ పుష్పరాజు మాట్లాడుతూ జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల సమస్యలపైన ప్రతి నిత్యం జరుగే సమస్యలపై సంబంధిత అధికారుల నుండి ఉత్తర్వులు సాధించేలా కృషి చేస్తామని అన్నారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో అవసరమైన కళాశాల స్టాఫ్ ను నియమించుటకు అవసరమైన ఉత్తర్వులు సాధించేలా కృషి చేస్తామని, ఎయిడెడ్ కళాశాలలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించదానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని. అన్నారు. అనంతరం కమిటీ ఎన్నిక పర్యవేక్షకులుగా రామచంద్ర రావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడిగా చీరాల ఎస్ ఎం ఎల్ జె కామర్స్ అధ్యాపకులు గారపాటి పుష్పరాజు,వైస్ ప్రెసిడెంట్ గా కడపకు చెందిన జె ఎల్ సివిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె.ఈశ్వర్, జనరల్ సెక్రటరీగా, తాడికొండకు చెందిన చావా రామారావు,బి ఎస్ ఎస్ బి సివిక్స్ అధ్యాపకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి జూనియర్ కళాశాల అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయం నందు నిర్వహిస్తున్నట్లు గ్రంథాల అధికారి మోర్ల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన (మాతకద్రవ్యాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా) 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంగి వెంకట రమణయ్య, పోతూరి నాగభూషణం మొదలగు గ్రంథాల ఉద్యమ పితామహుల గురించి చర్చించే కార్యక్రమం, 17న కవి సమ్మేళనం, సెమినార్లు, 18న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం డ్రాయింగ్, మ్యూజికల్ చైర్స్, మొదలు పోటీలు నిర్వహించడం, 19న మహిళా దినోత్సవం సందర్భంగా దిశా చట్టంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం, 20న వారోత్సవాలు ముగింపు సభ బహుమతి ప్రధానం, చదవడం మాకు ఇష్టం డిజిటల్ గ్రంథాలయాలు మొదలుకు వాటిపై ప్రసంగాలు ఉంటాయని అయన తెలిపారు. విద్యార్థులు ఈ గ్రంథాలయ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

కెఆర్‌కె కళాశాలలో విద్యాదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి ; స్థానిక కెఆర్‌కె డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ వి.మోహనరావు మాట్లాడుతూ మొదటి కేంద్రీయ విద్యాశాఖామంత్రి అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,అబ్దుల్ కలామ్ ఆజాద్ దేశంలో అనేక ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించి వాటిద్వారా ఉత్తమ ఫలితాలను జాతికి అంకితం చేశారన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న డా,షర్మిరాణి మాట్లాడుతూ ఆనాటి నాయకుల సేవాతత్పరత,కార్యదీక్షతను నేటితరం అందిపుచ్చుకొని ఉత్తమ విలువలతో అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశాన్ని నిలపాలన్నారు.ముందుగా అబ్దుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొండయ్య ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ చీరాల మండల బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి రావూరి శేషగిరికి ప్రమాదంలో గాయాలు అయిన విషయం తెలుసుకున్న చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి ఎం ఎం కొండయ్య పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సాయాన్ని మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంగిరేకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విన్నకోట జగదీష్, కోసూరి శ్రీనివాసరావు, పోస హరిబాబు , గోసాల శ్రీనివాసరావు, వంగపాటి నరసింహారావు, భువనగిరి గురునారాయణ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర - యద్దనపూడి : నియోజకవర్గ జనసేన మండల అధ్యక్షుల, మండలకమిటీల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పెదపూడి విజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ టిడిపి కలిసి పనిచేయాలని, గ్రామాలలో రెండు పార్టీలు కలిసి సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికలలో వైసీపీ ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో జనసేన, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండల అధ్యక్షులకు మండల కమిటీ సభ్యులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యద్దనపూడి మండల అధ్యక్షులు గనిపిశెట్టి అయ్యప్ప, ఇంకొల్లు మండల అధ్యక్షులు నారి శెట్టి ప్రవీణ్ కుమార్, మార్టూరు మండల అధ్యక్షులు మందపాటి కిషోర్ కారంపూడి మండల అధ్యక్షులు సాకిరి శ్రీనివాసరావు చిన్నగంజాం మండల అధ్యక్షులు సందు శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతాజీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-చీరాల: నేతాజీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. శనివారం పేరాల చిన్న రథం కూడలిలో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అల్పాహారం వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే చిన్న రథం కూడలి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణ మూర్తి,కార్యదర్శి పవని భాను చంద్రమూర్తి,రామారావు, సుబ్బారావు, వెంకటేశ్వరరావు,మణి, ప్రసాదరావు,నాయుడు తదితరులు పాల్గొన్నారు..

లోకేష్ సహకారంతో తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో శనివారం టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో కుక్కల ఆదిలక్ష్మీ అనే చిరు వ్యాపారికి తోపుడు బండిని అందచేశారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు చిలకలపూడి రాంబాబు, వార్డు ప్రధాన కార్యదర్శి రేఖ.గణేష్‌రావు, సీనియర్ నాయకులు బండి వెంకన్న, కొయ్యగోర మల్లేశ్వరరావు, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఉద్దంటి ధనుష్ కుమార్, గుంటూరు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్మాణ కార్యదర్శి దర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్షం తెచ్చిన తంటా... తగ్గిన పత్తి ధర

విశాలాంధ్ర-తాడికొండ: రెండు మాసాలు అనంతరం ఇటీవల కురిసిన వర్షంతో పత్తి పంట దెబ్బతింది. ఈ నేపథ్యంలో పత్తి ధర అనూహ్యంగా తగ్గింది. రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు మండలంలో 7453 ఎకరాలలో పత్తి పంటను సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. అయితే వర్షం వల్ల దిగుబడి కాస్తంత తగ్గింది. ఇటీవల క్వింటా పత్తి రూ.6600 కు కొనుగోలు చేశారు. గడచిన కొద్ది రోజుల క్రితం వర్షం పడటంతో పత్తి కాస్తంత దెబ్బతింది. ఇదే సాకుగా చూపి వ్యాపారులు రూ.1000 తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం రూ.5,500 లకు కొనుగోలు చేస్తున్నారు. కూలి ఖర్చులు పెట్టుబడులు రావటం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ ద్వారా అధిక ధరకు పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పవర్ బ్యాంక్ అప్ సిస్టమ్స్ అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : రోటరీ క్లబ్ తాడేపల్లి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తాడేపల్లి సుందరయ్య నగర్‌లోని లీలా సుందరయ్య కళావేదిక కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో పవర్ బ్యాక్ అప్ సిస్టం (రెండు ఇన్వెటర్లు ఒక యూపీఎస్)అందజేశారు.